



## బీఆర్ఎస్ అభ్యర్థులకు బీఫాంలు

మహబూబాబాద్, అక్టోబర్ 16 (నమస్తే తెలంగాణ): జిల్లాలోని మహబూబాబాద్, డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గాలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గతంలోనే అభ్యర్థులను ప్రకటించారు. మహబూబాబాద్ నుంచి బానోత్ శంకర్‌నాయక్, డోర్నకల్ నుంచి డీఎస్ రెడ్యానాయక్ పేర్లను ఖరారు చేశారు. కాగా, సోమవారం ఉదయం ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్ మహబూబాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్‌నాయక్‌కు, డోర్నకల్ ఎమ్మెల్యే అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్‌కు బీఫాంలు అందజేసి ఆశీర్వదించారు.



పార్టీలో చేరిన వారితో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

## పాలకుర్తిలో కాంగ్రెస్ ఖాళీ

**భారీగా బీఆర్ఎస్‌లో చేరిక**

తొర్రూరు, అక్టోబర్16 : పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కాళీ అవుతున్నది. ఒక్కొక్కరుగా పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. సోమవారం పాలకుర్తి మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తొర్రూరు మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రాజేశ్, గణేశ్, మురళి, సతీశ్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది బీఆర్ఎస్‌లో చేరారు. వారికి రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నూతనంగా పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. మండలంలోని వెలికట్ట గ్రామ ప్రజాప్రతినిధులు జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, గ్రామ అధ్యక్షుడు దేవేందర్‌రావు, సర్పంచ్ పుష్పలీల, రాములు, బీ రవి, మాజీ సర్పంచులు దామోదర్‌రావు, శ్రీనివాస్, ఆర్‌టీడీ టీచర్ నారాయణ, గ్రామప్రజలు మంత్రి దయాకర్‌రావుకు మద్దతు ప్రకటించారు.

# బీఆర్ఎస్ ఎజెండాను ఇంటింటికీ తీసుకెళ్దాం

- ప్రణాళికాబద్ధంగా ఎన్నికల ప్రచారం చేద్దాం
- ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్
- గూడూరులో ఘనస్వాగతం పలికిన నాయకులు



గూడూరులోని సిరి ఫంక్షన్ హాల్‌లో అభినందన సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

గూడూరు, అక్టోబర్16 : బీఆర్ఎస్ ఎజెండాను ఇంటింటికీ తీసుకెళ్లి, ప్రజలకు వివరించి ఓట్లు అడుగుదామని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. బీఆర్ఎస్ తరఫున మూడోసారి మహబూబాబాద్ నియోజకవర్గ నుంచి బీఫాం పొందిన బానోత్ శంకర్‌నాయక్ సోమవారం గూడూరుకు చేరుకోగా, మండలంలోని సిరి ఫంక్షన్‌హాల్ పార్టీ శ్రేణులు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు తోడు సీఎం కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజల వద్దకు తీసుకెళ్తామన్నారు. ప్రజల ఆశీర్వాదం తమకే ఉందని, మానుకోటలో హ్యాట్రిక్ సాధించి సీఎం కేసీఆర్‌కు కానుక ఇద్దామన్నారు. నాయకులందరినీ కలుపుకొని పోతానని, పార్టీ గెలుపునకు ప్రతి కార్యకర్త ఈ 40రోజులు కష్టపడాలని కోరారు. ప్రణాళిక ప్రకారం ఓటర్ల వద్దకు వెళ్దామని సూచించారు. అభినందన సభకంటే ముందు ఎమ్మెల్యేకు బీఆర్ఎస్ శ్రేణులు మండలంలోని ప్రధాన కూడలి వద్ద ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సంపత్‌రావు, ఆరె వీరన్న, నర్సింహ, ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, కిషన్‌నాయక్, నాయకులు రహీం, కఠార్‌సింగ్, కోడి రవి, వెంకన్న, రమేశ్, రాములు, జంపయ్య, శివ, బోడ ఎల్లయ్య, నవీన్, ప్రవీణ్, అశోక్, యాదగిరి పాల్గొన్నారు.

# మహబూబాబాద్‌లో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం

మహబూబాబాద్, అక్టోబర్ 16 : ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడోసారి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేతుల మీదుగా బీఫాం అందుకొని సోమవారం రాత్రి మహబూబాబాద్‌కు వచ్చిన ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌కు కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్ నేతృత్వంలో కార్యకర్తలు, నాయకులు స్వాగతం పలికారు. నెహ్రూసెంటర్‌లో పటాకులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం నెహ్రూసెంటర్‌లోని సత్యసాయి సెల్‌పాయింట్‌లో తొలిప్రచారం చేశారు. మూడోసారి తనను ఆశీర్వదించాలని నిర్వాహకుడు చెర్వీరాల ప్రభాకర్‌ను ఎమ్మెల్యే తనయుడు సూర్యచంద్ర, మున్సిపల్ వైస్ చైర్మన్ ఫరీద్ అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రజాసంక్షేమం వెల్లివిరుస్తున్నదన్నారు. అధికారంలోకి రాగానే మేనిఫెస్టోలోని హామీ నెరవేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, మార్నేని వెంకన్న, రామరాజు యాకన్న, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ పట్టణంలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

# పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలి

- ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి
- జప్తు చేసిన వస్తువులకు రసీదులు ఇవ్వాలి: కలెక్టర్ శశాంక



నెల్లికుదురు చెక్‌పోస్టు వద్ద తనిఖీ రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ శశాంక

నెల్లికుదురు, అక్టోబర్ 16 : అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ కే శశాంక అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన మహబూబాబాద్ నియోజకవర్గం పరిధిలోని నెల్లికుదురు–తొర్రూరు కూడలి సరిహద్దు ప్రాంతమైన నెల్లికుదురు క్రాస్ వద్ద చెక్‌పోస్టును పరిశీలించారు. చెక్‌పోస్టులో వాహన తనిఖీలకు సంబంధించిన రిజిస్టర్లు, జప్తు చేసిన వస్తువుల రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. స్టాటిక్ సర్వేలెన్స్ అధికారులు వీడియోగ్రఫీతో తనిఖీలు నిర్వహించాలని, వాహనాల తనిఖీ, జప్తు చేసిన నగదు, ఇతర సమాచారాని సంబంధించిన సమాచారాన్ని నిర్దిష్ట ఫార్మెట్‌లో రోజువారీగా సంబంధిత అధికారుల ద్వారా ఆర్వోకు పంపించాలన్నారు. ఆర్వో వాటిని పరిశీలించి భద్రపరుస్తారని తెలిపారు. జప్తు చేసిన వాటికి రసీదులు ఇవ్వాలని, చెక్‌పోస్టుల వద్ద విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందికి ఇబ్బందులు కలుగకుండా సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. రాత్రివేళల్లో విధుల్లో ఉంటే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దసరా పండుగ సెలవుల దృష్ట్యా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలన్నారు. ఎన్నికల్లో డబ్బు, మద్యాన్ని అరికట్టాలని సూచించారు. మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు గోదాములను తనఖీ చేసి నివేదికలు ఇవ్వాలని, ఫంక్షన్‌హాళ్లలో జరిగే కార్యక్రమాలకు సంబంధించి ముందస్తు అనుమ తి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన సదుపాయాల కల్పనకు అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పా రు. కలెక్టర్ వెంట డీఎస్పీ టీ స త్యనారాయణ, ఎన్నికల అర్వో ఎల్ అలివేలు, ఏసీసీ నోడల్ అధికారి నర్మద, తహసీల్దార్ రాజు, నెల్లికుదురు ఎంపీడీవో శేషాద్రి ఉన్నారు.

**ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలి**

కేసముద్రం : చెక్‌పోస్టు నుంచి వెళ్లే ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని కలెక్టర్ శశాంక ఆదేశించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని కోరుకొండపల్లి క్రాస్‌రోడ్డు వద్ద చెక్‌పోస్టును సోమవారం ఆయన పరిశీలించారు. అక్కడి అధికారులు, సిబ్బందికి సూ చనలు చేశారు. తనిఖీ చేసిన వాహనాల వివరాలను రికార్డు చేయాలన్నా రు. అనుమానాస్పదంగా కనిపించిన వాహనాలను క్షుణ్ణం గా పరిశీలించాలన్నారు. ఆయన వెంట ఆర్డీవో అలివేలు, డిప్యూటీ సీఈవో నర్మద, డీఎస్పీ సత్యనారాయణ, సీఐ రమేశ్, తహసీల్దార్ దామోదర్, ఎస్సై తిరుపతి ఉన్నారు.

**భూపతిపేట చెక్‌పోస్టు పరిశీలన**

గూడూరు, అక్టోబర్16 : పోలింగ్ కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ శశాంక అధికారుల ను ఆదేశించారు. సోమవారం ఆయన గూడూరు మం డలంలోని భూపతిపేట గ్రామ పరిధిలోని ఎన్‌హెచ్–365 పై ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చెక్‌పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. డబ్బు, ఇతర వస్తువులపై తరలింపుపై నిఘా పెట్టాలని సూచించారు. వాహనాల తనిఖీని వీడియో తీయాలని, జప్తు చేసిన డబ్బు, ఇతర వస్తువులకు సంబంధించి రసీదు ఇవ్వాలన్నారు. లభ్యమైన నగదు, ఇతర వస్తువులను సూచించి న ఫార్మెట్‌లో ఆర్వోకు ప్రతి రోజూ పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సత్యనారాయణ, ఆర్డీవో అలివేలు, నోడల్ అధికారి నర్మద, తహసీల్దార్ అశోక్‌కుమార్, ఎంపీడీవో రోజారాణి పాల్గొన్నారు.